క్లుప్తంగా

ఆయిల్‌పాం సాగుపై అవగాహన



మాగనూర్: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఏఈఓ హరీష్ సమక్షంలో శుక్రవారం ఉద్యానవనశాఖ అధికారి స్వప్న గ్రామ రైతులకు ఆయిల్‌పాం పంటలపై అవగాహన నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ.. రైతులకు ఆయిల్‌పాం పంటల ఆవశ్యకత, దాని లాభాల గురించి వివరించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ ఆయిల్‌ఫామ్ సాగు చేయడంతో రైతులకు అధిక లాభాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, రైతుబంధు కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, రైతులు పురుషోత్తంరెడ్డి, సత్యనారాయణ, చంద్రు, ఆనంద్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



మాగనూర్: మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వడ్వాట్, అడవి సత్యారం, ఓబ్లాపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు నరేందర్, తిమ్మన్న మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేసే ఒకే ఒక సంఘం పీఆర్టీయూ సంఘమన్నారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటుచేయాలని పెండింగ్ బిల్లులు నెలాఖరులోపు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ.. పదోన్నతులకు, బదిలీలకు సంబంధించిన అడ్డంకాలన్ని తొలగించేందుకు కృషిచేస్తామన్నారు. సంఘం మండల అధ్యక్షుడు నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, బలరాం, గోవర్ధన్, తిరుపతి, వెంకటేష్, వంశీ, అనిత, విజయ్‌శ్రీ, హరిక, కవిత, రాజునాయక్ పాల్గొన్నారు.

యువకులకు సన్మానం



మాగనూర్: మండల కేంద్రానికి చెందిన హరీష్ అనే యువకుడు ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన అగ్నిపథ్ ర్యాలీలో అగ్నిపథ్‌కు ఎంపికైయ్యారు. అదేవిధంగా మక్తల్‌కు చెందిన ఓ పత్రిక విలేకరి కూమారుడు ఇటీవల ప్రకటించిన వైద్యఫలితాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. దీంతో శుక్రవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఇద్దరికి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఈ ప్రాంతానికి చెందిన యువకులు, విద్యార్థులు చక్కటి విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, ఉజ్జేల్లి కృష్ణయ్య, వేణుగోపాల్, గడ్డం నరేష్, వర్కూర్ ఆంజనేయులు, ఆనంద్, రాము, అలీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అండగా ఉంటాం



నర్వ: అనాథ చిన్నారులకు అండగా ఉంటామని పీఏసీఎస్ మాజీ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన జన్మదినం సందర్భంగా ఓ అనాథ శరణాలయాన్ని సందర్శించి అక్కడి చిన్నారులతో కలిసి పుట్టినరోజు నిర్వహించుకున్నారు. ఈ మేరకు.. అనాథ విద్యార్థులచే కేక్‌కట్‌చేయించి పంపిణీ చేశారు. అనాథ విద్యార్థుల భోజనం కోసం విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట భార్య స్వాతి, తదితరులు ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

దామరగిద్ద: పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా దామరగిద్ద ప్రాంతానికి నీళ్లు అందించేందుకు కాన్‌కుర్తి వద్ద రిజర్వాయర్ నిర్మించాలని ప్రత్యేక చొరవ తీసుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి సంకల్ప నెరవేరాలని కోరుతూ శుక్రవారం కాన్‌కుర్తిలో అభయాంజనేయస్వామి ఆలయంలో 101 కొబ్బరికాయతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాజన సభ

నర్వ: శనివారం ఉదయం 11గంటలకు పీఏసీఎస్‌లో చైర్మన్ ఎల్. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహిస్తున్నట్లు సీఈఓ ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, సంఘం సభ్యులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథుడు



వినాయకుడిని చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు



మక్తల్‌లో నిమజ్జనానికి తరలిన వినాయకుడు

మక్తల్: పట్టణంలోని శుక్రవారం గణనాథుల నిమజ్జనం ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా చుట్టు పక్కల ప్రాంతాలలో పన్నెండురోజుల పాటు గణనాథులను మండపాలలో ప్రతిష్ఠించి నిత్యం నైవేద్యాలను సమర్పించి పూజలు చేశారు. పలు మండపాల వద్దవేలం పాటలను నిర్వహించారు. సాయంత్రం నృత్యాలు చేసుకుంటూ పురవీధుల గుండా ఊరేగిస్తూ అధికసంఖ్యలో గణనాథులను శోభాయాత్రగా తరలించారు. అంతకుముందు బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి తనసొంత ఖర్చులతో భక్తులకు అన్నదానం చేశారు. నిమజ్జనం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ నాగేంద్ర ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు. లక్ష్మారెడ్డి, కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, రవికుమార్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, కట్ట సురేష్, భీంరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



నిమజ్జన వేడుకలను పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ నాగేంద్ర



అన్నదానం చేస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి



నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న మహిళలు

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమొద్దు..

మరికల్: ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడడం మానుకోవాలని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. మండలంలోని శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రూపు-1 పరీక్షలు రద్దు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వెంటనే నిరుద్యోగ సమస్యను పరిష్కరించిన తర్వాతనే ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం కల్పించి అసెంబ్లీసీట్లు ఇచ్చిన రాజకీయ పార్టీలకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్, భజరప్ప, రామాంజనేయులు, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజు

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



కోస్గిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశలు



ఊట్కూర్‌లో..

నారాయణపేట: ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు.. యూనియన్ అధ్యక్షురాలు బాలమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడారు.. ఆశా కార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి అందజేశారు. విజయలక్ష్మి, నాగమణి, రాధిక, సావిత్రి, కల్పనా, నర్సమ్మ పాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం ఆశాకార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేల పారితోషికంతోపాటు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేణుక, పుష్ప, ఆకాశవాణి, ప్రియాంక, బాలమణి, శివమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

కోస్గి: ఆశాకార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈమేరకు.. సంఘం మండల ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్య పథకాలు గ్రామీణస్థాయి వరకు అందడంతో ఆశ కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. చాలిచాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్న ఆశలకు కనీస వేతనంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో స్వాతి, సాయమ్మ, లక్ష్మీ, రాధా, జరీనా తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

ఊట్కూరు: ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం జిల్లా నాయకులు అంగడి సురేష్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ రమేష్‌కుమార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్‌వింగ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మెబాట చేపడుతున్నామన్నారు. ఉద్యోగభద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందించినవారిలో మక్తల్ ఆపరేటర్లు జ్యోతి తదితరులు ఉన్నారు.



ఎంపీడీఓకు సమ్మెనోటీస్ అందజేస్తున్న ఆపరేటర్లు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు

ధన్వాడ: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు మండలంలోని కొండాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు. ఈ నెల 30నుంచి వచ్చేనెల 2వరకు మేడ్చల్ జిల్లాలో విలేరియా గ్రామర్‌స్కూల్ బొల్లారంలో నిర్వహించే 6వ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. వైస్‌ప్రిన్సిపాల్ సురేష్ రావు, నాగమణి, కోచ్ డాక్టర్ రామ్మోహన్‌గౌడ్, పీఈటీ సుగుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రిన్సిపల్ రాజారాం

నిందితులను కఠినంగా శిక్షించాలి



పేటలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయినిలో 12 ఏళ్లబాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య అధ్యక్షత వహించగా పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ అమానవీయ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో చోటుచేసుకుందన్నారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు సునీత, పద్మమ్మ, రాధమ్మ, నాగమ్మ, శాంతమ్మ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి బి.నర్సింహ, కార్యదర్శి కెంచె నారాయణ, జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి హజీమలంగ్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నర్సింహ, రఫీ సలీం తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దామరగిద్ద: మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. ఎంపీపీ నర్సప్ప అధ్యక్షతన ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయాశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

ఊట్కూరు: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎల్కోటి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మరికల్: ఆర్థికంగా వెనకబడిన ఆర్యవైశ్యులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని టీలేర్ మాజీ ఎంపీటీసీ మైలారం వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాబో యే ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ ఆర్యవైశ్యులకు పది చొప్పున టిక్కెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వందకోట్లను కేటాయించాలన్నా రు. కార్యక్రమంలో భీమేష్, ప్రకాష్, రామలింగం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన జయప్రదం చేయాలి

మరికల్: ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన పాలమూరు ప్రజాగర్జన జయప్రదం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రధాని మోదీ అక్టోబర్ 1 మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాగర్జన బహిరంగ సభకు హాజరవుతున్న సందర్భంగా అత్యధికంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఊట్కూరు: అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్ కోరారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

నారాయణపేట రూరల్: వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతికి ఏఐపీకేఎస్ సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆయన మృతి దేశ ప్రజలు, రైతులకు తీరనిలోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో భగవంతు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఖాజా మహబూబ్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులకు సంబంధించి ఔట్‌సోర్సింగ్ విధానంలో విద్యాబోధన చేపట్టాలని, ఆసక్తిగల వారు అక్టోబర్ 3న పాఠశాలలో దరఖాస్తులు అందించాలన్నారు.

క్రీడాకారుడికి అభినందన

నారాయణపేట రూరల్: దామరగిద్ద మండలం కాన్‌కుర్తికి చెందిన శృజన్ పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ రాధ, ఉపాధ్యాయులు అభినందించారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు

నారాయణపేట రూరల్: స్థానిక మినీస్టేడియం గ్రౌండ్‌లో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండలస్థాయి వాలీబాల్ పోటీలు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రౌండ్ స్కూల్ జీహెచ్‌ఎం వేణుగోపాల్ హాజరై పోటీలను ప్రారంభించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం అండర్ 14, 17 బాల, బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో జిల్లాస్థాయి పోటీలకు మండల జట్టును ఎంపిక చేశారు. పీఈటీలు రమణ, ఆంజనేయులు, అక్తర్‌పాషా, రాధిక, పర్వీన్‌బేగం, రాజశేఖర్, అథ్లెటిక్, ఫుట్‌బాల్ కోచ్‌లు హరి, శ్రీలత పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

• ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట: మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ తన అనుచరులతో కలిసి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదేవిధంగా పార్టీలో చేరిన సయ్యద్‌సాధిక్ అలీ మాట్లాడుతూ నారయణపేట ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి అన్నిరకాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేతోపాటు తాము సైతం అభివృద్ధిలో అడుగులు వేసేందుకు నేడు పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్ నవాజ్‌మూసా, బీఆర్ఎస్ యువజన నాయకుడు శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కల వివరాలు ఇవ్వాలి

• ఎంపీడీఓ శశికళ



నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశికళ

మాగనూర్: నర్సరీలో మొక్కల పూర్తి వివరాలను అందజేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ శశికళ అన్నారు. శుక్రవారం ప్రతి పంచాయతీలో నర్సరీల పరిశీలన చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వడ్వాట్, అమ్మపల్లి, అడవిసత్యారం పంచాయతీల నర్సరీలను తనిఖీ చేశారు. అన్నిగ్రామాలలో నర్సరీలలో ఎన్ని ప్లాంటేషన్ ఉన్నాయని వివరాలు సేకరించారు. మొక్కల సైజ్ పరంగా సమకూర్చాలని సూచించారు. మిగిలిన మొక్కలు 2023-24 సంవత్సరానికి సంబంధించినటువంటి మండల లక్ష్యం సిబ్బందికి అందించినట్లు తెలిపారు. పాత మొక్కలు, బ్యాగులు ఉంటే వాటిని తొలగించి, నర్సరీలను శుభ్రంగా చేసుకోవాలన్నారు. రాబోయే హరితహారం వరకు మొక్కలను సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సత్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



నారాయణపేటలో సమ్మెచేస్తున్న అంగన్‌వాడీలు

నారాయణపేట: అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్‌పార్క్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారంతో 19వ రోజుకు చేరుకుంది. జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26వేలతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఆయా ప్రాజెక్టులోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కోస్గి: అంగన్‌వాడీను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేస్తూ సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ, టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చంద్రకళ, ఉమామహేశ్వరి, బారతీ, రమాదేవి, పుష్పలత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీలు పట్టణంలో బిక్షాటన చేపట్టారు. 18రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి ఏలాంటి స్పష్టమైన హామీ రాకపోవడంతో బిక్షాటన చేపట్టినట్లు అంగన్‌వాడీ అధ్యక్షురాలు శశికళ తెలిపారు. కార్యక్రమంలో పుష్ప, శ్రీలత, భాగ్యమ్మ, ఉమాదేవి, సత్యమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

నీతి అయోగ్ శిక్షణకు తరలిన ప్రజాప్రతినిధులు

నర్వ: కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా దేశవ్యాప్తంగా 550అస్పిరేషన్ బ్లాక్‌లను ఎంపిక చేయగా ఇందులో నర్వ మండలం ఎంపికైంది. ఇందులో భాగంగా మండలం నుంచి ప్రత్యేక శిక్షణ కోసం దేశరాజదాని ఢిల్లీకి శుక్రవారం మండలం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు బయలుదేరారు. ఈ మేరకు జెడ్పీటీసీఈఓ జ్యోతి, మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజు, ఎంపీపీ జయరాములుశెట్టి, సర్పంచ్‌లు కోట్ల నాగిరెడ్డి, శివన్న, అరవింద్‌రెడ్డి, మహిళా సర్పంచ్‌లు సుజాత, సుశీల ఉన్నారు. నీతి అయోగ్ అందించే శిక్షణ ద్వారా మండలంలో అన్నిగ్రామాల్లో 7 రంగాల్లో 36అంశాలను అమలు చేసేందుకు.. అభివృద్ధి పనులు చేపట్టందుకు ఈ శిక్షణ ఉపయోపడుతుందన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మక్తల్‌లో ఎంఈఓ వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మక్తల్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం స్థానిక ఎమ్మార్సీకార్యాలయం ఎదుట ఇఫ్టూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఎంఈఓ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మధ్యాహ్నభోజన కార్మికుల మెనూచార్జిలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని, అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా 2022 మార్చిలో ప్రకటించిన గౌరవ వేతనం రూ. 3వేలు వేతనాన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగభద్రత కల్పించి, కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇఫ్టూ అధ్యక్షుడు కిరణ్, జిల్లా నాయకుడు నర్సింహులు, పద్మమ్మ, లలిత, ప్రవీణ్, వెంకటమ్మ, పద్మమ్మ, అనిత, జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, వెంకటమ్మ, జ్యోతి, రాజమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఎంఈఓ కార్యాలయం సిబ్బంది కృష్ణ (సీఆర్పీ)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. మెనూ చార్జీలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని కోడిగ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, రూ. 18వేలు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రమీల, శంకరమ్మ, లక్ష్మీదేవమ్మ, గంగమ్మ, గౌషియా, రాధ, సుగుణమ్మ, వెంకటమ్మ, గజలమ్మ, మారెమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

కోస్గి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పట్టించుకొని వారికి న్యాయం చేయాలని కార్మిక సంఘం మండల ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రం ఎదుట సమ్మె చేపట్టారు. ప్రభుత్వం కనీసవేతన అమలు చేయడంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు మణెమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆమె మాట్లాడారు.. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి బాల్‌రాం, జిల్లా నాయకులు రవికుమార్, రవికుమార్, యాదమ్మ, విజయలక్ష్మి, భారతమ్మ పాల్గొన్నారు.